

# అమెరి'కా'లేజ్

## - లిపి మల్లాది



*అమెరికాలో కాలేజీ చదువంటే ఒకప్పుడు గగనకుసుమం, అదో ఇంద్రజాలం. గత రెండు, మూడు దశాబ్దాల్లో అమెరికాలో చదువుకోసం వస్తున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడమే కాక, ఇండియాలో కూడా ఒక మాదిరిగా చదువుకున్న కుటుంబాల్లో దాదాపు ప్రతి ఇంటికీ కనీసం ఒకరైనా అమెరికాలో చదువుకుంటున్న పిల్లలుంటున్నారు. ఇంటర్నెట్ అరచేతిలోకొచ్చేసిన ఈ రోజుల్లో అమెరికాలో కాలేజీలు ఎలా ఉంటాయో, అక్కడ డార్మ్స్ ఎలా ఉంటాయి, స్టూడెంట్స్ జీవితాలు ఎలా ఉంటాయో... అనే విశేషాలు అతి సులువుగా తెలిసిపోతున్నట్లనిపిస్తున్నాయి. ఐనా మొదటిసారి చదువుకోసం అమెరికా వచ్చే ప్రతి విద్యార్థికీ ఎవరి అనుభవం వారిదే, ఎవరి ఇబ్బందులు వారివే, ఎవరి స్నేహాలు వారివే. ఈ నేపథ్యంలో అమెరికాలో చదుకోసం వచ్చిన ఓ సాధారణ మధ్యతరగతి అమ్మాయికి ఎదురైన సంఘటనలు, సన్నివేశాలు.. స్నేహాలు, సంతోషాలు.. సరదాలు.. వెరసి ఇవన్నీ అమెరికాలేజీ కథలు. స్వానుభవాలనూ, విన్న అనుభవాలనూ, చూసిన అనుభవాలనూ - ఆసక్తికరమైన ధారావాహికగా కౌముది పాఠకులకు అందిస్తున్నది లిపి మల్లాది. 'నా కళ్ళతో నాన్న' ధారావాహికతో కౌముది పాఠకుల అభిమానాన్ని సొంతం చేసుకున్న లిపి మల్లాది ఈ ధారావాహికతో మీకు మరింత చేరువౌతుందని ఆశిస్తూ..*

*- సంపాదకుడు*

*(క్రిందటి సంచికనుంచి కొనసాగింపు)*

**తలా ఒక సూట్‌కేస్** పట్టుకుని ఇంట్లోకి వెళ్ళాము. గదంతా చీకటిగా ఉంది. కాస్త దిగులు మొదలైంది. కూర్చోడానికి సోఫా కానీ కుర్చీలు కానీ లేవు. నేలమీద చెప్పులు చిందర వందరగా ఉన్నాయి. కార్పెట్ అంతా దుమ్ము పట్టిపోయింది. అమ్మ మాట విని కొలరాడోలో చదువుకుని అన్నయ్య దగ్గర ఉండాల్సిందని మళ్ళీ తిట్టుకున్నాను. "హనీషా?" నిర్మల్ అరవడంతో ఉలిక్కిపడ్డాను.

"లోపలున్నా" అమ్మాయి గొంతు సమాధానంగా అరిచింది.

"బయటికిరా"

"టు మినిట్స్"

నిర్మల్, వికాస్ వాళ్ళల్లో వాళ్ళు మాట్లాడుకోవడంతో నాకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. ఇంతలో లోపలనుండి హనీషా వచ్చి వాళ్ళ సంభాషణలో పాలుపంచుకుంది. నేను ఇబ్బందిగా పక్కన నిలబడడం చూసి

"హాయ్, ఐం హనీషా" పలకరించింది.

"హాయ్, ఐం అవని"

"ఫీల్ ఎట్ హోం. హౌ వజ్ యువర్ ఫ్లైట్? యు ఆర్ కమింగ్ ఫ్రం యువర్ బ్రదర్స్ ప్లేస్, రైట్?"

"యా. ఫ్లైట్ వజ్ ఓకే"

"వాట్స్ యువర్ మేజర్?"

"ఏరో స్పేస్. యు?"

"ఎలెక్ట్రికల్"

"ఏరో స్పేస్ ఈజ్ వెరీ డిఫికల్ట్. యు షుడ్ చేంజ్ యువర్ మేజర్. వికాస్ మళ్ళీ మొదలుపెట్టాడు. కోపంగా నేను బదులిచ్చేలోపు,

"నోఇట్స్‌నాట్ యూ హేవ్ టు స్టడీ. దట్స్ ఆల్. ఐ నో ఎ లాట్ ఆఫ్ పీపుల్ విత్ 4 జీపిఏ ఇన్ ఏరో స్పేస్. డోన్ట్ లిజెన్ టు పీపుల్ లైక్ హిం" హనీషా బదులిచ్చింది.

"మై రూం మేట్ వెన్నెల ఈజ్ ఏరోస్పేస్ ఇంజనియర్. టాక్ టు హర్ ఎబౌట్ క్లాసెస్" అంది.

"ఐ విల్. థాంక్స్" అన్నాను.

వాళ్ళ ముగ్గురూ మళ్ళీ దేని గురించో మాట్లాడ్డం మొదలు పెట్టారు. ఓ రెండు నిమిషాలయ్యాక 'డూ యూ వాంట్ టు షవర్?" అడిగింది. నిజానికి అక్కర్లేకపోయిన వీళ్ళ పద్దతులు తెలీవు కనక "యెస్" అన్నాను.

సూట్‌కేస్‌లని లోపల గదిలో పెట్టుకోమని తన వెనక రమ్మంది.

వికాస్, నిర్మల్ తరవాత వస్తామని వెళ్ళిపోయారు. మూడు సూట్‌కేస్‌లని తోసుకుంటూ తన వెనక నడిచాను.

"యూ కెన్ కీప్ దెం హియర్" అని ఒక మూల చూపించింది. ఈ గదికూడా అలానే వుంది. కిటికీలోంచి వెలుగు రావడంతో లోపాలు ఇంకా స్పష్టంగా కనపడ్డాయి. నేలమీద ఒక పరుపు ఉంది. ఒక మూల చిందరవందరగా బట్టలు పడి ఉన్నాయి. ఇంకో పక్క ఒక పెద్ద అద్దం, అద్దం కింద ప్లాస్టిక్ డబ్బాల్లో క్రీములు, పోగులు మొదలుగున్నవి ఉన్నాయి.

'ఇది కేవలం టెంపరెరీనే' అని సర్ది చెప్పుకున్నాను.

బాత్‌రూం చూపించి స్నానం చెయ్యమంది. బాత్‌రూం ఇంకా ఘోరంగా ఉంది. టాపు, షవర్, అన్నీ తుప్పు పట్టిపోయి ఉన్నాయి. బాత్ టబ్ కింద అంతా నల్లగా మురికి పట్టినట్టు ఉంది. గోడల చివరలలో పెయింట్ బ్రౌన్ రంగులో ఉంది. ఇలాంటి బాత్ రూంలో స్నానం చేసేకన్నా చెయ్యకపోవడమే నయమని రెండువేళ్ళతో షవర్ ఆన్ చేసి ఐదు నిమిషాల తరవాత ఆపేసి స్నానం చేసినట్టు బయటకి వెళ్ళాను.

'హౌ ఈజ్ ఇట్ గోయింగ్?' అన్నయ్య మెసేజి చూసి ఏడుపు తన్నుకొచ్చింది. తిరిగి బాత్‌రూంలోకి వెళ్ళి కొద్దిసేపు ఏడ్చాక హనీషా వద్దకు వెళ్ళాను.

"ఆర్ యూ హంగ్రీ?" అడిగింది.

"నో" అన్నాను.

"లెట్ మీ నో వెన్ యు ఆర్ హంగ్రీ" అంది.

సరే అని తలూపాను.

"డూ యూ వాంట్ కాఫీ ఆర్ టీ" అడిగింది.

"ఐ విల్ హేవ్ సం టీ" అన్నాను.

"వీ హేవ్ టీ పౌడర్ అండ్ బ్లాక్ టీ బాగ్స్" అంది

అన్నయ్య చెప్పినట్టు వీళ్ళవి వాడడం ఇష్టంలేక "ఐ హేవ్ గ్రీన్ టీ బాగ్స్" అన్నాను.

"ఐ విల్ హీట్ వాటర్" కిచెన్‌లోకి వెళ్ళింది.

గ్రీన్ టీ డబ్బా తీసేందుకు సూట్‌కేస్ తెరిచాను. తెరవగానే అమెరికా వాసన వచ్చింది. అన్నయ్య ఇండియాకి వచ్చినప్పుడు తను తెచ్చిన వస్తువులు, తన బట్టలు ఇవే వాసవ వచ్చేవి. అన్నయ్య ఇంట్లో ఈ వాసనలేదు కానీ ఇప్పుడు నా సూట్ కేసంతా అదే వాసన. దాంతో గత స్మృతులు గుర్తొచ్చి దిగులు పెరిగింది. తను కిచెన్‌లో వెయిట్ చేస్తుందని దిగులు మింగి గదిలోంచి బయటకి వచ్చాను. కిచెన్ చూసి దిగులు రెండింతలైంది. చీకటి గుయ్యారం, సింకు నిండా గిన్నెలు. ఇద్దరిని మించి నిలబడే చోటు లేదు. అంతా ఇరుకిరుకు. శుభ్రంగా ఉన్నట్టు అనిపించలేదు. తను నా చేతికిచ్చిన కప్పుని నేను వేన్నీళ్ళు, సబ్బుతో తోమడం మొదలుపెట్టాను.

"ఐ వాష్డ్ ఇట్" అంది.

"ఓ. ఐ డిడ్ నాట్ నో" నవ్వుతూ తోమసాగాను. స్టవ్ మీదున్న వేడినీళ్ళని తన కప్పులో పోసుకుని, నన్ను కూడా అదే చెయ్యమని బయటకి వెళ్ళింది. తను వెళ్ళడం ఆలస్యం, నేను కప్పులో వేన్నీళ్ళు పోసి గిరగిరా తిప్పి సింకులో పారబోసాను. ఆ తరవాత టీ బాగ్ వేసి నీళ్ళతో నింపాను. తను ఆరు బయట మెట్లమీద కూర్చోవడం గమనించి నేను కూడా వెళ్ళాను.

"కెన్ ఐ సిట్ హియర్?" అడిగాను.

"యా, షూర్" పక్కకి జరిగింది.

'వేర్ ఆర్ యు ఫ్రం?" అడిగింది.

"హైదరాబాద్"

"తెలుగా?"

"ఔను"

"నిన్ను చూసి తెలుగు రాదనుకున్నాను"

"చాలామంది అదే అంటారు"

"మీ అన్నయ్య డాలస్‌లో ఉంటాడా?"

"లేదు. కొలరాడో"

"ఓ. ఓకే. మరి నువ్వు కొలరాడో కాకుండా ఇక్కడికి ఎందుకు వచ్చావు?"

"నాకు ఇండిపెండెంట్ గా ఉండాలని ఉంది. అందుకే అన్నయ్య దగ్గర ఉండట్లేదు"

"మంచి పనే చేసావు. ఫ్రెండ్స్‌తో ఉండడం వేరు. చాలా ఎక్స్‌పీరియెన్స్‌లు అవుతాయి. మనుషుల గురించి బాగా అర్థమౌతుంది.

చాలావరకు అందరూ సెల్ఫిష్. ఎవ్వరినీ నమ్మకు. నీ విషయాలు ఎవరితో పంచుకోకు. అందరూ చాలా కంసర్వేట్ ఇక్కడ. ముఖ్యంగా డబ్బు విషయంలో జాగ్రత్తగా ఉండు"

"మా అన్నయ్య కూడా అదే అన్నాడు. బాగా ప్రిపేర్ చేసి పంపాడు"

"గుడ్ ఆ గైడెన్స్ చాలా ఇంపార్టెంట్. మా అన్నయ్య ఇక్కడే చదువుకున్నాడు. అందుకే నేను ఇక్కడికి వచ్చాను. జాబ్ వచ్చి కేలీకి మూవ్ అయ్యాడు."

"ఓ నైస్. నువ్వు ఏ ఇయర్?"

"నెక్స్ట్ ఇయర్ గ్రాడ్యుయేట్ అవుతాను"

ఓ నిమిషం తరవాత "నీకు పంచదార ఎక్కడుందో చూపించడం మర్చిపోయాను. దొరికిందా?"

"నేను టీలో పంచదార వేసుకోను"

"హెల్త్ కాన్షసా?"

"లేదు. అన్నయ్య దగ్గర అలవాటైంది"

"ఇక్కడ బయట ఫుడ్ అస్సలు మంచిది కాదు. అన్నిట్లో ఫేట్ ఎక్కువ ఉంటుంది. కార్న్ సిరప్ అన్నిట్లో వేస్తారు. రెడ్‌మీట్ అస్సలు మంచిది కాదు"

"నేను వెజిటేరియన్"

"వెన్నెల కూడా వెజిటేరియన్. నీకేమైన కావాలంటే తనని అడుగు. ఎక్కడ ఏవి బావుంటాయో తనకి తెలుసు. అయినా నీకు మీ అన్నయ్య ఉన్నాడనుకో"

తలూపాను. బయట కొంతమంది కారులో చక్రాలు కొడుతున్నారు. అది చూపించి "సాయంత్రాలు అంతే. ఆ కోర్ట్ చుట్టూ రౌండ్స్ కొడతారు. ఎవ్వరికీ పని పాట ఉండదనుకుంటే. ఇక్కడ ఉన్న ఇళ్ళన్నిటిలో ఇండియన్సే ఉంటారు. అన్నీ మాలాంటి ఇళ్ళే, కొన్ని వన్ బెడ్ రూం, కొన్ని టూ బెడ్ రూం. అందరూ రూం మేట్స్‌తో ఉంటారు. ఆన్ కేంపస్ జాబ్, లేకపోతే మాల్‌లో పనిచేస్తారు. ఆన్ కేంపస్ జాబ్‌కి రెకమండేషన్ ఉంటే ఈజీ. మనవాళ్ళు గ్రాడ్యుయేట్ అయ్యే, ముందు ఎవరో ఒకళ్ళని రెకమెండ్ చేసి వెళ్ళిపోతారు. నువ్వు ఇప్పుడే అప్లై చెయ్యాలి. రేపు నీకు రెస్యూమె రాయడానికి హెల్ప్ చేస్తాలే."

"థాంక్స్ హనీషా. నాదగ్గర ఒక రెస్యూం ఉంది."

"అప్లై చేసే జాబ్‌కి సరిపోయేట్టు మార్చాలి. ఇవాళ రెస్ట్ తీస్కోలే. రేపు చూద్దాం ఆ సంగతి."

"ఓ.కే. థాంక్యూ."

"అన్ని సార్లు థాంక్స్ చెప్పకు."

"నీ క్లాసెస్ ఎప్పుడు?

"నావి చాలావరకు మధ్యాహ్నం ఉంటాయి. నీవి పొద్దున్న, సాయంత్రాలు ఉంటాయనుకుంటే, ఎన్రోల్ అయ్యే ముందు నీ సీనియర్స్‌తో మాట్లాడు."

"సరే మాట్లాడతాను."

"ఇంతకీ నువ్వు ఏరో స్పేస్ ఎందుకు తీసుకున్నావు?"

"భీముడి వల్ల."

"భీముడా?" ఆశ్చర్యపోయింది.

"ఔను."

"భీముడంటే నీ ఫ్రెండా?"

"కాదు భారతంలో భీముడు" పెద్దగా నవ్వాను.

"అదేంటి?" నన్ను వెర్రిదానిలా చూసింది.

"అర్జునుడు బాణాలతో నిచ్చెన వేస్తే భీముడు స్వర్గం కెళ్ళి వాళ్ళ అమ్మకోసం ఐరావతాన్ని తెచ్చాడు ఆకాశంలో స్వర్గం ఉంటుందని మా నాయనమ్మ చెప్పేది. భీముడు వెళ్ళినట్టు నేనూ వెళ్ళాలని చిన్నప్పుడు మనసులో బలంగా పడిపోయింది. పెద్దయ్యే కొద్దీ అది ఏరో స్పేస్ మీద ఇష్టంగా మారింది. అర్జునుడు లేడు కాబట్టి టెక్నాలజీ. అందుకే భీముడు నా ఇన్స్పిరేషన్."

తను ఆశ్చర్యపోవడం చూసి నేను నవ్వాను. తను కూడా నాతో కలిసి పెద్దగా నవ్వింది. కారులో వాళ్ళు ఒక్క నిమిషం మమ్మల్ని చూసి గిరగిరా తిరగడం కంటిన్యూ చేసారు.

(కొనసాగింపు వచ్చే నెలలో)

Click here to share your comments on this story